

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 234 | పేజీలు 10 | వెల 4/- | ఆదివారం 3 ఆగష్టు 2025


## రహదారులే దేశ ఆర్థిక శక్తికి మార్గం

- జాతీయ రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ



**విజయవాడ, ఆగస్టు 2(ఎల్లో సింగం):**

దేశ ఆర్థికాభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర రవాణా, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. విజయవాడ సమీపంలోని మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్లో జరిగిన జాతీయ రహదారుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, ఏపీలో రూ. 1 లక్ష కోట్ల విలువైన ప్రాజెక్టులను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

సభ ప్రారంభంలోనే “ధన్యవాదాలు” అని అచ్చుతెలుగులో పలకరించి ఆకట్టుకున్న గడ్కరీ, అమెరికా వంటి దేశాలు రహదారుల వలనే అభివృద్ధిచెందాయని జేఎఫ్‌కే వాక్యాలను ఉదహరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని అభినందించిన ఆయన, ఏపీ రోడ్లను అమెరికా రహదారులతో సమానంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

అధునాతన సాంకేతికత, గ్రీన్ హైడ్రోజన్ మిషన్లతో రైతులకు లక్షల్లో ఆదాయం వచ్చే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. విజయవాడ–హైదరాబాద్ గ్రీన్ ఎక్స్‌ప్రెస్ వే వల్ల ప్రయాణ సమయం 2 గంటలకే పరిమితం అవుతుందన్నారు. పోర్టుల అభివృద్ధి, జల మార్గాల వినియోగం, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు గడ్కరీ స్పష్టం చేశారు.



## రైతులకు నాణ్యతమైన విద్యుతే లక్ష్యం

- మంత్రి సవిత

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అమలు

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

# ఉదయం సంక్షేమం.. సాయంత్రం అభివృద్ధి

## సంపద సృష్టికి దారులు... రహదారులే

- గడ్కరీ అంటే పట్టుదల, కృషి, వేగం, అంకితభావం
- సంపద సృష్టికి దారులు.. రహదారులే
- సీఎం అడిగిన వెంటనే రూ.26,000 కోట్ల కొత్త ప్రాజెక్టులకు గడ్కరీ గ్రీన్ సిగ్నల్
- ఒక వేదికపైని భారీ నిర్ణయాలు - మాట ఇచ్చి, మంజూరు చేసిన గడ్కరీ
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే మరో రూ.1 లక్ష కోట్ల ప్రాజెక్టులకు గ్రీన్ నోడ్
- రాష్ట్రానికి 9 కొత్త ఎయిర్‌పోర్టులు, 20 పోర్టుల ప్రణాళికను కేంద్రం అభినందన
- జాతీయ రహదారుల విస్తరణలో గడ్కరీ విశేష పాత్ర
- ఆంధ్రప్రదేశ్‌ను భారత తూర్పు తీరానికి గేట్‌వేగా తీర్చిదిద్దే ప్రణాళిక
- పీఎం సూర్య ఘర్, కుసుం పథకాలతో ఇంటింటికీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యం
- జాతీయ రహదారుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్!

## రైతు రాజ్యానికి శంఖారావం, అభివృద్ధికి సీఎం చంద్రబాబు శుభారంభం!




- అన్నదాత సుఖీభవ - రైతు కళల్లో వెలుగు
- 46.85 లక్షల మంది రైతులకు రూ.3,175 కోట్ల మొత్తరు
- మొదటి విడతగా రైతు ఖాతాల్లో రూ.7,000 చొప్పున జమ
- రైతును రాజు చేయాలన్నదే కూటమి సంకల్పం
- వెలిగొండ ప్రాజెక్టు.. ప్రకాశానికి నీటి హామీ
- వచ్చే సీజన్‌లో ఫేజ్ 1 పూర్తి, కృష్ణా నీళ్లు కలిసే దశ
- రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి.. 700 టీఎంసీల నీటి నిల్వ
- సందేహాలకు పోర్టల్, టోల్‌ఫ్రీ 155251 ద్వారా తక్షణ సేవలు
- రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులపై హెచ్చరిక
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచన
- ప్రకాశం జిల్లా దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య అన్నదాత సుఖీభవ
- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఎన్నికల హామీలను కార్యరూపం దిద్దుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.7,000 చొప్పున రూ.3,175 కోట్ల నిధులు జమ చేసిన ‘అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్’ పథకం, రైతు జీవితంలో వెలుగులు నింపుతోంది. పచ్చని పొలాల్లో రైతులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం, రైతు సంక్షేమం కోసం సాంకేతికత, ఆర్థిక మద్దతు, నీటి ప్రాజెక్టులు, డ్రోన్ల వినియోగం వరకు విస్తృతంగా ఆలోచిస్తున్నట్లు స్పష్టం చేశారు. “రైతు కళ్లల్లో ఆనందాన్ని చూశాను.. రైతే మాకు దేవుడు” అనే నమ్మకంతో ముందుకెళ్తున్న ఈ పాలన, అభివృద్ధి పునాది మరోసారి ఎంత గట్టిదో దేశానికి చాటుతోంది.

# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్!

## రైతు రాజ్యానికి శంఖారావం, అభివృద్ధికి సీఎం చంద్రబాబు శుభారంభం!

- అన్నదాత సుఖీభవ - రైతు కళల్లో వెలుగు
- 46.85 లక్షల మంది రైతులకు రూ.3,175 కోట్ల మొస్తరు
- మొదటి విడతగా రైతు ఖాతాల్లో రూ.7,000 చొప్పున జమ
- రైతును రాజు చేయాలన్నదే కూటమి సంకల్పం
- వెలిగొండ ప్రాజెక్టు.. ప్రకాశానికి నీటి హామీ
- వచ్చే సీజన్‌లో ఫేజ్ 1 పూర్తి, కృష్ణా నీళ్లు కలిసే దశ
- రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి - 700 టీఎంసీల నీటి నిల్వ
- సందేహాలకు పోర్టల్, టోల్‌ఫ్రీ 155251 ద్వారా తక్షణ సేవలు
- రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులపై హెచ్చరిక
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచన
- ప్రకాశం జిల్లా దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య అన్నదాత సుఖీభవ
- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**దర్శి, ఆగస్టు 2(ఎల్లో సింగం):** రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం సీఎం రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి.. కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

### రైతుల కళ్లలో ఆనందం చూశా

అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోంది." అని సీఎం తెలిపారు.

### సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్

పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్‌ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. "అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెం లోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

### సూపర్ సిక్స్ అమలు సంతోషాన్నిస్తోంది

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

### 15వ తేదీ నుంచి ఉచిత బస్సు

తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు.

### డ్రిప్ ఇరిగేషన్ లో దేశంలో ఏపీ టాప్

వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోంది. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ది పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్యకార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలు రూ.259 కోట్లు అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### కూటమిది రైతు ప్రభుత్వం

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో, నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం.

### పంటలకు గిట్టుబాటు ధర కల్పించాం

సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు.

### రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి

ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో జాగ్రత్త

రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ... అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటున్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు ఫేక్ వీడియో ప్రదర్శించాడు.

### జగన్‌ను చూసి బూతులు నేర్చుకోవాలా

రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్దతులు, నిబంధనలు, కట్టుబాట్లు తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఉదయం సంక్షేమం.. సాయంత్రం అభివృద్ధి

## సంపద సృష్టికి దారులు... రహదారులే

- గడ్కరీ అంటే పట్టుదల, కృషి, వేగం, అంకితభావం
- సంపద సృష్టికి దారులు.. రహదారులే
- సీఎం అడిగిన వెంటనే రూ.26,000 కోట్ల కొత్త ప్రాజెక్టులకు గడ్కరీ గ్రీన్ సిగ్నల్
- ఒక వేదికపైని భారీ నిర్ణయాలు - మాట ఇచ్చి, మంజూరు చేసిన గడ్కరీ
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే మరో ?1 లక్ష కోట్ల ప్రాజెక్టులకు గ్రీన్ నోడ్
- రాష్ట్రానికి 9 కొత్త ఎయిర్‌పోర్టులు, 20 పోర్టుల ప్రణాళికను కేంద్రం అభినందన
- జాతీయ రహదారుల విస్తరణలో గడ్కరీ విశేష పాత్ర
- ఆంధ్రప్రదేశ్‌ను భారత తూర్పు తీరానికి గేట్‌వేగా తీర్చిదిద్దే ప్రణాళిక
- మెట్రో, బుల్లెట్ రైలు, జలరవాణ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టి
- భవిష్యత్తు కోసం బలమైన బేస్
- పీఎం సూర్య ఘర్, కుసుం పథకాలతో ఇంటింటికీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యం
- జాతీయ రహదారుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




**అమరావతి, ఆగష్టు 2(ఎల్లో సింగం):** సంపద సృష్టికి మార్గాలు రహదారులేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. రహదారులను నిర్మించడంలో దేశంతోపాటు.. ఏపీలో కూడా ప్రణాళికలను సిద్ధం చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. శనివారం రోడ్ రవాణ, రహదారుల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి రాష్ట్రంలో మొత్తంగా రూ. 5233 కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన.. రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఉదయం అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ కార్యక్రమంలో పాల్గొని రైతులకు డబ్బులు రైతుల ఖాతాలో వేశామని.. సాయంత్రం సంపద సృష్టికి మార్గమైన రహదారుల శంకుస్థాపన వంటి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నానని.. అందుకే ఇది చరిత్రాత్మకమైన రోజని సీఎం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో మరో రూ. 26 వేలకోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు కేంద్ర మంత్రి గడ్కరీ ముందుంచారు. దీనిపై వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి.. వేదిక మీద నుంచి ఆ ప్రాజెక్టులకు అంగీకారం తెలిపారు. ఇంతే కాకుండా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోగా మరో రూ.1 లక్ష కోట్ల మేర ప్రాజెక్టులను ఆమోదించేందుకు సిద్ధంగా ఉన్నామని గడ్కరీ చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు తెలియచేశారు. అలాగే గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి గడ్కరీ చేసిన సేవలను గుర్తు చేశారు. రాష్ట్రానికి మరింత సాయం అందించాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "గడ్కరీ కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే పోలవరానికి ఆక్సిజన్ ఇచ్చారు.. ఓ రూపం ఇచ్చారు. గడ్కరీ అంటే పట్టుదల, కృషి వేగం, అంకిత భావం. గడ్కరీ మాటల్లో.. చేతల్లో అభివృద్ధి కన్పిస్తుంది. అభివృద్ధిని కోరుకునే వారు గడ్కరీ మాటలను సంగీతాన్ని ఆస్వాదించినట్టు ఆస్వాదిస్తారు. సహజంగా ఏ మంత్రి అయినా.. తన శాఖ గురించే ఆలోచిస్తారు.. కానీ గడ్కరీ ఆలోచన విధానం అందరికీ భిన్నంగా ఉంటుంది.

గడ్కరీ రోడ్ల గురించే కాకుండా.. రోడ్ల మీద జరిగే ప్రమాదాల నివారణ గురించి కూడా ఆలోచన చేశారు. పొల్యూష్యన్ ఫ్రీగా ఉండాలనే ఆలోచనతో ఉన్నారు. ఎలక్ట్రికల్ వెహికల్స్.. గ్రీన్ హైడ్రోజన్.. అది కూడా వ్యవసాయం ఉత్పత్తుల నుంచే రావాలనే ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. నితిన్ గడ్కరీది రీసెర్చ్ మైండ్. ఎప్పుడూ ఏదో సాధించాలనే తపన ఆయనలో కన్పిస్తుంది. సాగరమాల.. భారత మాల వంటి ప్రాజెక్టులను రూపకల్పన చేశారు. గతంలో నెల్లూరు నుంచి తిరుపతి పోవాలంటే పది గంటలు పట్టేది.. గుంతల మయంగా ఉండేది.. కానీ ఇప్పుడా సమస్య తప్పింది. ప్రపంచంలో రోడ్ల ఇన్ఫ్రాలో దేశాన్ని నెంబర్-1 చేసే సామర్థ్యం గడ్కరీకే ఉంది. గత ఐదేళ్లల్లో ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని రోడ్లు శిథిలావస్థకు చేరాయి.. కానీ జాతీయ రహదారులు మాత్రం బాగున్నాయి. 2014 నాటికి ఏపీలో 4193 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉండేవి. వాటిని 8745 కిలో మీటర్లకు చేర్చిన ఘనత గడ్కరీదే. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 70 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. సుమారు రూ.11 వేల కోట్ల విలువైన 760 కిలో మీటర్ల రోడ్లను నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తి చేశాం. ఈ ఏడాదిలో రూ. 15 వేల కోట్ల విలువైన వేయి కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తాం." అని చంద్రబాబు అన్నారు.

### జాతీయ రహదారుల ప్రాజెక్టులకు పూర్తిగా సహకరిస్తాం

"జాతీయ రహదారుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి పూర్తిగా సహకరిస్తాం. నేషనల్ హైవేల నిర్మాణం కోసం భూసేకరణతో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తాం. ఎలాంటి సమస్యనైనా పరిష్కరిస్తాం. రవాణ ఖర్చులు తగ్గించేలా గడ్కరీ కూడా ఆలోచన చేస్తున్నారు. అన్ని రకాల రవాణా మార్గాలను అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. ఏపీకి వేయి కిలో మీటర్ల తీర ప్రాంతం ఉంది. ప్రతి 50 కిలో మీటర్లకు ఓ పోర్టు ఉండాలి. ఇప్పటికే పోర్టులే కాకుండా.. త్వరలో ఇంకొన్ని పోర్టులు అందుబాటులోకి రాబోతున్నాయి. రాబోయే కాలంలో హబ్ అండ్ స్పోక్ పద్దతిన రాష్ట్రంలో 20 పోర్టులను అందుబాటులోకి తెస్తాం. అలాగే ఎయిర్ పోర్టులు కూడా పెద్ద ఎత్తున నిర్మించాలని ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుతమున్నవి కాకుండా.. మరో 9 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నాం. ఇది జరిగితే.. ఏపీ లాజిస్టిక్ హబ్ గా ఉంటుంది. భారత తూర్పు తీరానికి గేట్ వేగా ఉంటుంది. 2014-19 మధ్య కాలంలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశాం. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ వరకు జలరవాణకు పైలెట్ ప్రాజెక్టుతో చేపట్టాలని భావించాం. అలాగే బకింగ్ హ్యాం కెనాల్ ద్వారా కాకినాడ నుంచి చెన్నైకు కూడా జలరవాణ ప్రాజెక్టు అమలుకు సిద్ధపడ్డాం. కానీ ప్రభుత్వం మారడంతో ఆ ప్రాజెక్టులు పక్కన పెట్టేశారు. మళ్లీ ఆ ప్రాజెక్టులను చేపట్టాలి. డ్రై పోర్టులు కూడా నిర్మించాలనే యోచన చేస్తున్నాం. రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ లాజిస్టిక్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. దీనికి కేంద్రం సపోర్ట్ కావాలి." అని చంద్రబాబు కోరారు.

### గడ్కరీ స్ఫూర్తితో హైదరాబాద్ ఓఆర్ఆర్

గడ్కరీ మహారాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడే 1977-78 కాలంలో ముంబై నుంచి పుణే వరకు పీపీపీ పద్దతిన రహదారి నిర్మించారు. ఆ స్ఫూర్తితోనే నేను కూడా హైదరాబాదులోని ఓఆర్ఆర్ ను కూడా పీపీపీ పద్దతిన నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. 163 కిలోమీటర్లతో హైదరాబాద్ ఓఆర్ఆర్ నిర్మాణానికి నాడు రూపకల్పన చేశాం. ఇప్పుడు అమరావతికి 189 కిలో మీటర్ల మేర ఓఆర్ఆర్ అడిగాం.. దానికి అంగీకరించారు. ఏడు జాతీయ రహదారులను ఔటర్ రింగ్ రోడ్ అనుసంధానం చేస్తుంది. విశాఖ, విజయవాడల్లో మెట్రో రైళ్ల నిర్మాణం చేపడుతున్నాం.. దీనికి కేంద్రం సహకరిస్తుంది.

గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ గురించి గడ్కరీ చెప్పారు. ప్రతి ఇంటిపైనా కరెంట్ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాం. పీఎం సూర్య ఘర్, కుసుం పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నాం. వికసిత్ భారత్.. స్వర్ణాంధ్ర జయప్రదం కావాలంటే.. రోడ్లు.. పోర్టులు.. ఎయిర్ పోర్టులు.. ఇన్ ల్యాండ్ వాటర్ వేస్.. రైల్వేల మీద శ్రద్ధ పెట్టాలి. దక్షిణాదిలో అమరావతి-చెన్నై-బెంగళూరును కవర్ చేస్తూ బుల్లెట్ రైలు వేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఇది దేశ ఆర్థిక ప్రగతికి తొడ్పడుతుంది. ఐదు కోట్ల మందిని కవర్ చేస్తుంది.

ఇలాంటి ఫ్యూచరిస్టిక్ ప్రాజెక్టుల గురించి ఆలోచన చేయాలి. జాతీయ రహదారులకు రెండు వైపులా గ్రీనరీ పెంచేందుకు అవసరమైన నిధులివ్వాలి" అని చంద్రబాబు కోరారు.

### మహారాష్ట్రతో పాటు ఏపీని మీ సొంత రాష్ట్రంగా భావించండి

"కేంద్ర మంత్రి గడ్కరి మహారాష్ట్రతో పాటు ఏపీని సొంత రాష్ట్రంగా భావించాలి. మహారాష్ట్ర కంటే ఎక్కువగా ఏపీ నుంచి సహకారం అందిస్తాం. సమర్ధవంతమైన నాయకత్వం... దూరదృష్టి కలిగిన నేతగా మాకు సేవలు అవసరం. ఎంపీలు అడిగిన ప్రాజెక్టులన్నీ ఇచ్చారు. గడ్కరీ ఆలోచనలు చూస్తే చాలా ఆనందంగా ఉంటుంది." అని సీఎం అన్నారు.

### సీఎం అడిగిన వెంటనే గడ్కరీ మంజూరు చేసిన ప్రాజెక్టులివే..

**హైదరాబాద్ - విజయవాడ రోడ్డు 6 లేన్లు - రూ.6700 కోట్లు**
**విజయవాడ - మచిలీపట్నం రోడ్డు 6 లేన్లు -రూ.2600 కోట్లు**
**వినుకొండ- గుంటూరు రోడ్డు 4 లేన్లు - రూ.2605 కోట్లు**
**గుంటూరు -నిజాంపట్నం రోడ్డు 4 లేన్లు - రూ.2000 కోట్లు**
**బుగ్గకయిప - గిద్దలూరు రోడ్డు 4 లేన్లు -రూ.4,200 కోట్లు**
**ఆకివీడు- దిగమర్రు రోడ్డు 4 లేన్లు -రూ.2500 కోట్లు**
**పెడన - లక్ష్మీపురం రోడ్డు 4 లేన్లు -రూ.4,200 కోట్లు**
**ముద్దనూరు -కడప రోడ్డు 4 లేన్లు -రూ.1182 కోట్లు**
**హైదరాబాద్ -విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు.**

## దుర్గమ్మ సేవలో గడ్కరీ

**విజయవాడ, ఆగష్టు 2(ఎల్లో సింగం)** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో రెండో అతి పెద్ద దేవాలయంగా వెలిసిన విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారిని కేంద్ర రవాణా, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దర్శించుకున్నారు. ఈ రోజు రాష్ట్రానికి అభివృద్ధి ప్రాజెక్టులపై సమీక్షకు, ప్రారంభోత్సవాలకు వచ్చిన ఆయన, తన పర్యటనలో భాగంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. రాష్ట్రంలో చేప ట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం ఆయన అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. గడ్కరీకి ఆలయ ఈవోవి.కె.సీనా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి



దర్శనానంతరం వేద పండితులు ఆశీస్సులు అందించగా, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి గడ్కరీతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారిలో సి.ఎం.రమేష్, ఎంపీ, బాపట్ల ఎంపీ టీ.కృష్ణ ప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి, బి.సి. జనార్దన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మంత్రి (రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడులు) ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, బీజేపీ నాయకులు పి.మాధవ్, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు భాను ప్రకాష్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో విధ్వంస పాలన

## - రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - పెద్దగెడ్డ నీరు విడుదల చేసిన మంత్రి సంధ్యారాణి





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విధ్వంస పాలన చేపట్టి ప్రజలను భ్రష్టు పట్టించిందని కారణంగా రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని గిరిజన శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలియజేశారు. శనివారం నాడు సాయంత్రం పాచిపెంట పెద్ద గెడ్డ జలాశయం నుంచి సాగు నీరు విడుదల చేశారు. దీని ద్వారా 12 వేల ఎకరాలు పంటలు పండుతాయని తెలిపారు. పాచిపెంట,సాలూరు,రామభద్రపురం మండలాల రైతులు నీటిని సద్వినియోగం చేసుకుంటున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్ద గెడ్డ జలాశయం సంబంధించి ఇంకేమైనా సమస్యలు ఉంటే సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తో సమావేశమై ప్రతిపాదనలు తనకు ఇవ్వాలని వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించుకొస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పక్కాగా అమలు చేస్తున్నారని అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాల్లో ఏడు వేల రూపాయలు జమ అయ్యాయని మరో రెండు దపాలుగా 13 వేల రూపాయలు జమవుతాయని తెలిపారు. పెద్ద గెడ్డ, వెంగళరాయ,ఆంద్ర జలాశయాల్లో గతంలో అభివృద్ధి జరగలేదని రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేర్పిస్తామని తెలిపారు. పెద్ద గెడ్డ జలాశయాన్ని పర్యాటక కేంద్రంగా చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంస పాలన కారణంగా అభివృద్ధి జరగలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని రకాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ద్యేయమని ఆమె పేర్కొన్నారు. అరకు రహదారి నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. డోలీలుమోత లేకుండా రహదారులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సరాయి వలస ఆశ్రమ పాఠశాల అభివృద్ధి నిమిత్తం నాలుగు కోట్ల 75 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్పు చేయిస్తానని హామీ ఇచ్చారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో త్రాగునీరు అందించే విధంగా కృషి చేస్తానన్నారు. దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా 4000 రూపాయలు పెన్షన్ అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు లబ్ధిదారులంతా రుణపడి ఉంటారన్నారు. రాష్ట్రంలో లక్ష పెన్షన్లు, సాలూరు నియోజకవర్గం కి 470 కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని పాచిపెంట మండలానికి 118 పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. సూపర్ సిక్స్ ద్వారా ఉచిత బస్సు,అన్నదాత సుఖీభవ,పెన్షన్, తల్లికి వందనం తదితర పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాడు పాచిపెంట మండలంలో 1000 ఎకరాలు గిరిజన రైతులకు పోడు పట్టాలు అందిస్తామని తెలిపారు. ఇంకా మీకు ఏమైనా సమస్యలు ఉంటే ఎటువంటి బిడియం లేకుండా ప్రజా దర్బార్ కు వచ్చి మీ సమస్యలు చెబితే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**స్థానిక ఎన్నికల్లో భారీ విజయం సాధించాలి:-**

రానున్న స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో గల అన్ని సర్పంచ్ స్థానాలను మనము గెలిపించుకోవాలని అలాగైతే పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని మంత్రి సంధ్యారాణి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం సర్పంచులు ప్రభుత్వానికి సహకరించడం లేదని వారంతా మా కోసం సహకరించమని చెప్పలేదు కదా ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం సహకరించమంటే సహకరించకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. అందుకే వచ్చే ఎన్నికల్లో సర్పంచులని గెలిపించుకున్నట్లయితే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నీరు విడుదల కార్యక్రమానికి పాచిపెంట మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్, ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, పెద్దగెడ్డ నీటి సంఘం అధ్యక్షు ప్రతినిధిఉంద్రోతు గంగరాజు, సీనియర్ నాయకులు మతల బలరాం, మండల తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు చల్లా కనక బాబు, తదితర ప్రజాప్రతినిధులు ఇంజనీరింగ్ అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

## అన్నదాత సుఖీభవ డబ్బులు ముఖ్యమంత్రి చంద్రబాబు జమ చేయడంపై హర్షం వ్యక్తం చేసిన కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు



పుట్టపర్తి 02: ఎల్లో సింగం ప్రతినిధి....

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పలుచోట్ల పలు కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి పుట్టపర్తి నియోజకవర్గ మహిళా ఎమ్మెల్యే గా ఎన్నికైన పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి కేక్ కట్ చేశారు. అంతేకాకుండా వృద్ధాశ్రమము ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పేదలకు బ్రెడ్లు, స్వీట్లు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తచెరువు బుక్కపట్నం నల్లమాడ , ఓడి చెరువు ,అమడ గూరు మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం వేడుక రోజునే రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడం ఎంతో గర్వకారమని నియోజకవర్గ టిడిపి నాయకులు బోయ రామాంజనేయులు సామకోటి ఆదినారాయణ మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, కొత్తచెరువు మండలానికి చెందిన సాలక్క గారి శ్రీనివాసులు , టిడిపి కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ , ప్రాథమిక సహకార సొసైటీ బండ్లపల్లి అధ్యక్షులు శంకరప్ప ,పుట్టపర్తి సింగల్ విండో అధ్యక్షులు విజయ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి , ముమ్మినేని వెంకట రాముడు, అమడ గూరు మండల సింగల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి ,బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , ఓడి చెరువు మండలంలో మండల కన్వీనర్ శెట్టి వారి జయ చంద్ర ,మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి , ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, బొల్లం శివారెడ్డి ,నిజాం పీట్ల సుధాకర్, ఓబుల్ రెడ్డి,నల్ల మాడ మండలంలో కన్వీనర్ మైలే శివశంకర్ , సహకార సొసైటీ అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి ,కేశవరెడ్డి , సలాం ఖా ,మంజునాథ్ రెడ్డి, బుట్టి నాగభూషణం రిటైర్డ్ టీచర్ లక్ష్మన్న , బుక్కపట్నం మండలం నుంచి మండల కన్వీనర్ మల్ రెడ్డి గంగాధర్ , సింగల్ విండో అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు చెన్నకృష్ణ ,ప్రభాకర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ,బాలు హర్షం వ్యక్తం చేశారు.రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం అన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమంటూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 46.86 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ. 3,174.43 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. తొలివిడత 7000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి కూటమి ప్రభుత్వానికి పాలాభిషేకం చేసి ఆనంద ఉత్సవాల మధ్య మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.

# అన్నదాత సుఖీభవతో రైతుల ఆనందం.

## వినూత్న రీతిలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి ధాన్యాభిషేకం.




విజయవాడ ఎల్లో సింగం ప్రతినిధి....

అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతులు ఆనందం వెల్లివిరుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి వినూత్న రీతిలో ధాన్యాభిషేకం చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఎ.ఏం.సి చైర్మన్ నర్రా వాసు ఆధ్వర్యంలో రైతులు హర్షం వ్యక్తం చేశారు. గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఎ.ఏం.సి చైర్మన్ నర్రా వాసు ఆధ్వర్యంలో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఒక బస్తా ధాన్యంతో సీఎం చంద్రబాబు చిత్రపటానికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నర్రా వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. నేడు పీఎం కిసాన్ రూ. 2వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేలు రైతులు ఖాతాల్లో పెట్టుబడి సాయం కింద జమ చేసిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు ఈ సాయం ఎంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మైలవరం నియోజవర్గంలో దాదాపు 20 కోట్లకు పైగా రైతులు ఖాతాల్లో నేడు జమ చేసినట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గారి సహకారంతో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నర్రా వాసు వెల్లడించారు. ఏఎంసీ చైర్మన్ నర్రా వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. నేడు పీఎం కిసాన్ రూ. 2వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేలు రైతులు ఖాతాల్లో పెట్టుబడి సాయం కింద జమ చేసిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు ఈ సాయం ఎంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మైలవరం నియోజవర్గంలో దాదాపు 20 కోట్లకు పైగా రైతులు ఖాతాల్లో నేడు జమ చేసినట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గారి సహకారంతో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నర్రా వాసు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర వ్యవసాయరంగ చరిత్రలో సువర్ణాధ్యాయానికి కూటమి ప్రభుత్వం నాంది

## ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



పాపాయిపాలెంఎల్లో సింగం

సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పాపాయిపాలెం గ్రామం నందు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పంట పెట్టుబడి సాయంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పీఎం కిసాన్ పథకం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి ఏటా 20 వేలు ఆర్థిక సాయంఅందనుంది. మొదటి విడతగా పీఎం కిసాన్ కింద రూ. 2 వేలు, అన్నదాత కింద రూ.5,000/- చొప్పున రూ.7,000/- చొప్పున చీరాల నియోజకవర్గం నందు 7368 రైతులకు 4.59 కోట్లు , రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ చేయడం జరిగింది. రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగ చేసి, ప్రతి రైతన్నను రైతుబాంధవుడు శ్రీ నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ముందడుగు వేస్తోంది..ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత గారు ఆర్డిఓ మరియు అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ల రామయ్య కు గవర్నర్ పదవి ఇవ్వాలి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ న్యాయవాది కురగంటి.రాంబాబు



నందిగామ: ఎల్లో సింగం

జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు పొలిట్ బ్యూరో సభ్యులు టిడిపి అభివృద్ధి కోసం నిత్యం పాటుపడే వర్ల రామయ్య కు గవర్నర్ పదవి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ న్యాయవాది ఒక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ అభ్యర్థించారు .గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 45 లక్షల మంది మాదిగ ఓటర్లు తెలుగుదేశం బిజెపి మరియు జనసేన కూటమికి ఓట్లు వేయటానికి తీవ్రమైన కృషి చేసిన వ్యక్తి వర్ల రామయ్య అని అలాంటి వ్యక్తికి గవర్నర్ పదవి ఇవ్వటం చాలా సముచితమని న్యాయవాది రాంబాబు అన్నారు. గతంలోనూ రాజ్యసభ సభ్యత్వం ఇచ్చినట్టే ఇచ్చి అన్యాయం చేశారని ఆయన గుర్తు చేశారు. అశోక్ గజపతి రాజుకి గోవా గవర్నర్ ఇచ్చిన తర్వాత రాష్ట్రానికి మరొక గవర్నర్ పదవి రానుందని కాబట్టి పార్టీ కోసం త్యాగం పార్టీ నాయకత్వానికి విధేయత పోలీసు ఉన్నతాధికారిగా పనిచేసిన అనుభవము అంతేకాకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవ్వటం ఇలా ఏ కోణంలో చూసినా రాష్ట్రంలో గవర్నర్ పదవికి వర్ల రామయ్య అన్ని అర్హతలు ఉన్నాయని కాబట్టి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ బిజెపి అధ్యక్షుడు కలసి వర్ల రామాయకు గవర్నర్ పదవి వచ్చే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా రాంబాబు వారిని అభ్యర్థించారు.

## అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా విజయనగరం మండలం చెల్లూరు గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి మరియు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కంచికచర్లలో మహిళల సాధికారతకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులు



కంచికచర్ల ఎల్లో సింగం

మండలలో కార్యాలయం సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , బీసీ కార్పొరేషన్ కాపు కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించబడింది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా సమాజంలో వారి స్థానం మరింత గౌరవప్రదంగా మారుతుంది. ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ద్వారా, బీసీ, కాపు ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నైపుణ్యం అందించి, వారు స్వయం ఉపాధి పొందేలా చేయడమే మా లక్ష్యం," అని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం కింద, 90 రోజుల పాటు నిపుణుల మార్గదర్శకత్వంలో కుట్టు నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 1,02,832 మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా రూపొందించబడిందని, ఇందులో బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మంది, ఈడబ్ల్యూఎస్ విభాగం నుండి 45,772 మంది, కాపు కార్పొరేషన్ ద్వారా 11,016 మంది లబ్ధిదారులు ఎంపిక చేయబడ్డారని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 255 కోట్లు కేటాయించింది, ఇది టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళల సంక్షేమం పట్ల చూపుతున్న నిబద్ధతను సూచిస్తుంది.శిక్షణలో భాగంగా, టైలరింగ్‌లో ఆధునిక పద్ధతులు, డిజైనింగ్, కొలతలు తీసుకోవడం, వివిధ రకాల దుస్తుల తయారీ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కూడా సహాయపడుతుందని శ్రీమతి తంగిరాల సౌమ్య గారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో స్థానిక అధికారులు, బీసీ కాపు కార్పొరేషన్ ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అందరూ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, అధికారులు, కూటమినేతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో 61వ బూత్ నందు సుపరిపాలనలో తొలి అడుగు



చల్లపల్లి : ఆగస్టు 2 ఎల్లో సింగం న్యూస్:::

చల్లపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విస్తృతంగా జరుగుతున్నది. శనివారం స్థానిక 61వ బూత్ పరిధిలో టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు తెలుసుకున్నారు. సంక్షేమ కార్యక్రమాల గురించి, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మోర్ల. రాంబాబు, కృష్ణా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, ఎంపీటీసీ సభ్యురాలు పైడి పాముల స్వప్న, కో ఆప్షన్ నెంబర్ షేక్ నబి గోరి, అడ్వకేట్ కొడాలి మురళి, యూనిట్ ఇంచార్జ్ పటాన్ జిలాని, బూత్ ఇంచార్జ్ మహమ్మద్ అమిర్ జానీ , వార్డ్ మెంబర్ షేక్ సిలార్, బావిశెట్టి కనకదుర్గ, బెల్లంకొండ పోతురాజు, మహమ్మద్ అలీ, దిన్న నజరానా, నడకుదుటి. ఏసు నారాయణ తదితరులు పాల్గొన్నారు

# నందిగామ నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

# రైతులకు ఆర్థిక సహాయం అందజేత

కంచికచర్ల ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందజేస్తూ తన నిబద్ధతను చాటుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 30,216 మంది రైతు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 15.108 కోట్ల ఆర్థిక సహాయం అందించబడింది. అలాగే, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) పథకం కింద 28,054 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున రూ. 5.6108 కోట్లు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతున్నాయి.ఈ కార్యక్రమం రాష్ట్రంలోని రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం చేపట్టిన 'సూపర్ సిక్స్' హామీల్లో ఒక ముఖ్యమైన భాగం. ఈ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం పొందడమే కాకుండా, వ్యవసాయ రంగంలో స్థిరత్వం మరియు సమృద్ధిని సాధించే దిశగా అడుగులు వేయగలుగుతారు. తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వెళ్తోందని తెలిపారు. "రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ఒక మైలురాయి. ఈ పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలోని వేలాది రైతులకు ఆర్థిక ఊతం అందుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి, అలాగే ఈ పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము" అని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమం కింద రైతులకు అందిన ఆర్థిక సహాయం వారి వ్యవసాయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికిఉపయోగపడుతుందని,రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంతో పాటు వారి జీవనోపాధిని మెరుగు పరుస్తుందని తంగిరాల సౌమ్య విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పథకం రైతులకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, ఆశాభావాన్ని నింపే ఒక సంకేతంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అందిన ఈ ఆర్థిక సహాయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగం సమృద్ధికి, రైతుల సంక్షేమానికి ఒక బలమైన ఆధారంగా నిలుస్తుంది.ఈ కార్యక్రమం రైతాంగానికి కొత్త ఉత్తేజాన్ని, ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తూ, కూటమి ప్రభుత్వం యొక్క రైతు సంక్షేమ హామీలను నెరవేర్చే దిశగా ఒక అడుగుగా నిలుస్తుందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, శ్రీమతి పిట్టల శ్రీదేవి, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాన్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల రైతు నేతలు,క్లస్టర్ ఇన్చార్జులు, కూటమి నేతలు, తెదేపానేతలు,కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.





## అర్బన్ నియోజకవర్గంలో 371మంది రైతులకు అన్నదాత సుఖీభవ

- నాగిరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రంలో మెగా చెక్కు పంపిణీ చేసిన టిడిపి నాయకులు
- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు



అనంతపురంఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ అందించి వ్యవసాయానికి మరింత ఊతమిచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 371మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందింది. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించగా.. నాగిరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రం నుంచి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. నారాయణపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో మొత్తం 371మంది రైతులకు గాను.. రూ.25.97లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. వ్యవసాయశాఖ అధికారులు, టిడిపి నాయకుల చేతుల మీదుగా రైతులకు ఈ చెక్కును అందజేశారు. ఇందులో పిఎం కిసాన్ కింద రూ.7.42లక్షలు, అన్నదాద సుఖీభవ కింద రూ.18.55లక్షలు విడుదలైంది. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ వల్ల రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి జరిగిందన్నారు. మొత్తం రూ.2,342.92 కోట్లు రైతుల ఖాతాలో నేరుగా జమ చేశారన్నారు. పీఎం కిసాన్ పథకంలో ఏడాదికి కేంద్రం రూ.6 వేల సాయం %-% అన్నదాత సుఖీభవ కింద మరో రూ.14 వేలు కలిపి ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో మొదటి విడుతగా 7వేల రూపాయల సాయం అందిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులకు ఇంత పెద్ద ఎత్తున సాయం చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలతో పాటు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూడా తీరుస్తున్నట్లు చెప్పారు. అందుకే అన్ని వర్గాల్లో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారిని రోజా పుష్పలత, ఎమ్మార్వో హరికుమార్, ఏఈఓలు మల్లికార్జున, మురళికృష్ణ, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి యువ నాయకుడు సుందర్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు ఆదినారాయణ, కేశవరెడ్డి, వడ్డే హరి, ఈశ్వరయ్య, భాగ్యరాజ్ నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోయ రాంబ్రహ్మంచౌదరి

### మనమరాలి పుట్టినరోజు వేడుక




నందిగామ : ఎల్లో సింగం

నందిగామ పట్టణం గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు శనివారం నాడు కోయ రాంబ్రహ్మం చౌదరి గారి మనమరాలి పుట్టినరోజు వేడుకకు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, హాస్పటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మరియు కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు ఈ మేరకు చిరంజీవి గయా వీరింద కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి శనివారం "అన్న ఎన్టీఆర్ గారికి "నివాళులు అర్పిచడం లో భాగంగా!



## జిల్లాలో కొత్తగా 129 పోలింగ్ కేంద్రాలు

విజయవాడ, ఎల్లో సింగం

పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌లో భాగంగా జిల్లాలో కొత్తగా 129 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించామని, వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం. రాజకీయ పార్టీలను కోరారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం రాజకీయ స్థానిక కలెక్టరేట్‌లో శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘము ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ భారత ఎన్నికల సంఘము ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 (ఎస్ఐఆర్ 2026) ముందస్తు సన్నాహకంలో భాగంగా నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో జూలై 20వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను అందజేశామన్నారు.

## అన్నదాత సుఖీభవ నిధుల నగదు బదిలీ లో 99.98 శాతం తో

## 44.75 లక్షల రైతుల ఖాతాలలో జమ – ఆర్ టి జి ఎస్ వెల్లడి

- నాణ్యమైన రైతుల సమాచార డేటా ను అందించినందుకు వ్యవసాయ శాఖ ను అభినందించిన ముఖ్యమంత్రి కార్యాలయం .
- అన్నదాత సుఖీభవ పథకం లో తిరస్కరణకు గురైన లబ్ధిదారులకు సరైన సమాచారం తెలుపుతూ వారిలో అవగాహన కల్పించాలని క్షేత్ర స్థాయి వ్యవసాయ అధికారులకు ఆదేశము
-డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు

విజయవాడ, ఎల్లో సింగం

విడుదల చేసిన అన్నదాత సుఖీభవ నగదు బదిలీ సర్దుబాటులో 99.98 శాతం రైతుల ఖాతాలలోకి నగదు జమ అయ్యి విజయవంతంగా బదిలీ అయ్యిందని డిల్లీ రావు గారు తెలిపారు.అన్నదాత సుఖీభవ సర్దుబాటులో 99.98 శాతం రైతుల ఖాతాలలోకి నగదు జమ నగదు బదిలీ సర్దుబాటులో 99.98 శాతం రైతుల ఖాతాలలోకి నగదు జమ అయ్యి విజయవంతంగా బదిలీ అయ్యిందని డిల్లీ రావు గారు తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి %-% మోడల్ కోడ్ అమలులో ఉన్న ప్రాంతాలలోని సుమారు ఒక లక్ష మంది రైతులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు తాత్కాలికముగా నిలిపివేసిన సుమారు ఒక లక్ష ఖాతాలు మరియు యన్ పి సి ఐ లో చురుకుగాలేని ,మ్యాపింగ్ కానీ సుమారు ఒక లక్ష మంది రైతుల ఖాతాలను మినహాయించి సుమారు 44.75 లక్షల ఖాతాలలోనికి డబ్బులు జమ అయ్యాయని ఆర్ టి జి ఎస్ తెలిపింది అని అన్నారు .అందించిన డేటా లో కేవలం 1067 ఖాతాలకు మాత్రమే నగదు బదిలీ కాలేదన్నారు .రైతులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు తాత్కాలికముగా నిలిపివేసిన సుమారు ఒక లక్ష ఖాతాలు మరియు యన్ పి సి ఐ లో చురుకుగాలేని ,మ్యాపింగ్ కానీ సుమారు ఒక లక్ష మంది రైతుల ఖాతాలను మినహాయించి సుమారు 44.75 లక్షల ఖాతాలలోనికి డబ్బులు జమ అయ్యాయని ఆర్ టి జి ఎస్ తెలిపింది అని అన్నారు .అందించిన డేటా లో కేవలం 1067 ఖాతాలకు మాత్రమే నగదు బదిలీ కాలేదన్నారు .

## కానిస్టేబుల్ గా ఎంపికైన అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిల బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

ఏపీ పోలీస్ శాఖకు సంబంధించిన కానిస్టేబుల్ పోస్టుల తుది ఫలితాలు అధికారికంగా శుక్రవారం విడుదలయ్యాయి. బొబ్బిలి పట్టణంలో స్పోర్ట్స్ రిక్రియేషన్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు కోచ్ రావు శ్రీనివాసరావు. సెక్రటరీ సిరిపురపు ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ పొందిన 15 మంది యువతీ యువకులు ఏపీ పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు. బొబ్బిలి కోటలో శనివారం ఎమ్మెల్యే బేబినాయన ను మర్యాదపూర్వకంగా
ఎం.వెంకటనాయుడు (సివిల్)
శంకర్రావు (సివిల్)
దుర్గారావు (సివిల్)
వి.తిరుపతి రావు (సివిల్)
ఎం.ఈశ్వరరావు (ఏపీఎస్పీ)
పి.ఉదయ్ కిరణ్ (ఏపీఎస్పీ)
శివకుమార్ (ఏపీఎస్పీ) తదితరులు ఎమ్మెల్యే బేబినాయన కలిసారు.వారిని ఎమ్మెల్యే బేబినాయన అభినందించారు..

# రైతుకు దన్నుగా కూటమి ప్రభుత్వం

-అన్నదాత సుఖీభవా పథకానికి శ్రీకారం
-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏపీ సీఎం చంద్రబాబు
-మాటల కాదు చేతల్లోనే
-సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి చూపుతున్న వైనం
-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు (ఢిల్లీ) ఆగస్టు 2/ఎల్లో సింగం

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.., అధికారంలో కొచ్చిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవా పథకాన్ని అమలుపరచి అన్నదాతకు దన్నుగా నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఏ.పీ సర్కార్ కృషిని ఓ ప్రకటనలో కొనియాడారు.ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవా -పీ.యం కిసాన్ పథకాన్ని ప్రారంభించడం పై హర్ష వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా-పి.యం.కిసాన్ పథకానికి శ్రీకారం చుట్టి, రైతన్నల విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరి స్తుందని నిరూపించారని తెలిపారు. ఇదిమాప్రభుత్వ దార్శిని కతకు నిదర్శనమన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగాపెట్టుబడి నిధి కింద ఏటా మూడు విడతలుగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, రైతులను ఆదుకునే దిశగా ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలోని సుమారు 46,86 లక్ష మంది అన్నదాతలకు 3,174,43 కోట్ల రూపాయలను జమ చేయడం హర్షనీయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా పథకాన్ని ప్రారంభించి, రైతన్నల దన్నుగా నిలిచారని కొనియాడారు. మామిడి రైతుల అన్నదాత సుఖీభవా పథకాన్ని ప్రారంభించి, రైతన్నల దన్నుగా నిలిచారని కొనియాడారు. మామిడి రైతుల విషయంలోనూ ఏపీ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలుసత్ఫలితాలు ఇచ్చాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.., రైతన్నల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను టిడిపి, బిజెపి జనసేన పార్టీ నాయకులు ఐక్యమత్యంగా ప్రజలకు చేరువ చేయాలని, వారి జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన పిలుపునిచ్చారు.



## నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు

## పట్టణ సీఐ కె.సతీష్ కుమార్



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

బొబ్బిలి డీఎస్పీ జి భవ్య రెడ్డి ఆదేశాలు మేరకు శనివారం బొబ్బిలి పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ కటకం. సతీష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ వి. జ్ఞాన ప్రసాద్ వారి సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించి 4 ట్రిపుల్ రైడింగ్ వాహనములు, 7 సెల్ ఫోన్ డ్రైవింగ్ వాహనములు, 6మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనములు 2 నెంబర్ ప్లేట్ లు లేని వాహనములు గల వారిని పట్టుకొని వారికి కౌన్సిలింగ్ చేసి వారు చేసిన మోటార్ వాహన రూల్ ను అతిక్రమించి నందుకు గాను ఎమ్ వి ఫైన్ వేసారు. ఇక ఫై బొబ్బిలి పరిధిలో ట్రిపుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ చేసిన వారి ఫై కఠినమైన చర్యలు ఉంటాయని పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ హెచ్చరించారు.

# భవిష్యత్ శాస్త్రవేత్తల కోసం అంతరిక్ష విద్యా శిబిరం



సీతంపేట ఆగస్ట్ 2 (ఎల్లో సింగం)

సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షా,ముస్కాన్ సహకారంతో నిర్వహించిన స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్ స్థానికగిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకొండ ఎమ్మెల్యే నిమ్మకజయకృష్ణ, ఐటిడిఎ పిఒ సి. యస్వంత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.జిల్లాసైన్స్ అధికారి జి. లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈ క్యాంప్ లో పాఠశాలవిద్యార్థులకు టెలిస్కోప్, రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డ్రోన్లు వంటిఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పించడమేకాకుండా, ఈ సాంకేతికతలు ప్రస్తుత కాలంలో ఎలాఉపయోగించబడుతున్నాయో వివరిస్తూ ప్రాక్టికల్ డెమోస్ నిర్వహించారుస్పేస్ ఎడ్యుకేటర్లు విద్యార్థుల్లో విజ్ఞానపరమైన ఆసక్తినిపెంపొందించడంలో కీలకపాత్ర పోషించారు. విద్యార్థులు ఎంతోఉత్సాహంగా, ఆసక్తిగా ఈ సాంకేతిక పరిజ్ఞానం గురించితెలుసుకున్నారు. ఈ క్యాంప్ వారి భవిష్యత్ కెరీర్ నిర్మాణానికి ఎంతోఉపయోగకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఎంతోఉత్సాహంగా, ఆసక్తిగా ఈ సాంకేతిక పరిజ్ఞానం గురించితెలుసుకున్నారు. ఈ క్యాంప్ వారి భవిష్యత్ కెరీర్ నిర్మాణానికి ఎంతోఉపయోగకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ స్పేస్ఎడ్యుకేషన్ క్యాంప్ గ్రామీణ విద్యార్థుల్లో విజ్ఞానానికి ఒక వేదికగానిలిచిందన్నారు. పాఠశాల యాజమాన్యం ఈ అవకాశాన్ని బాలికల ఆశ్రమ పాఠశాలలో స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్ విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయకృష్ణ, పిఒ యశ్వంత్ కుమార్ రెడ్డికల్పించినందుకు సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సమగ్ర శిక్షా, ముస్కాన్ సంస్థలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిడి అన్నదొర, ఉపవిద్యాశాఖధికారి జి రామ్ మోహనరావు, ఎఎంఒ కోటి బాబు, ఎంఇఒఆనందరావు ప్రధానోపాధ్యాయులు వసంత లక్ష్మి, హెచ్ డబ్ల్యుఒ పాలకకమల, జిసిటిఒ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

## మర్రిపాడులో 'సుపరిపాలనలో తొలి అడుగు'



సీతంపేట ఆగస్ట్ 2 (ఎల్లో సింగం)


మండలంలోని మర్రిపాడు పంచాయతీలో సుపరి పాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పడాలభూదేవి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వవిజయాలను కరపత్రాల ద్వారా తెలియజేశారుపాలకొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పడాలభూదేవి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వవిజయాలను కరపత్రాల ద్వారా తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సవర తోట మొఖలింగం ఎఎంసిడైరెక్టర్లు సవర మంగయ్య, మూర మోహనరావు, రామకృష్ణ, మాజీ ఎంపిటిసిజయలక్ష్మి, సవర తోట మొఖలింగం ఎఎంసిడైరెక్టర్లు సవర మంగయ్య, మూర మోహనరావు, రామకృష్ణ, మాజీ ఎంపిటిసిజయలక్ష్మి, కూర్మయ్య రంగన్నాథం, సుధాకర్ మహిళలు పాల్గొన్నారు.

# పి యం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదలతో

## నియోజకవర్గంలో గల 45,000 మంది రైతులకు లబ్ధి

- రైతుల ఖాతాలలోకి 27.50 కోట్ల రూపాయల నిధులు జమ,
- రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో మార్పులకు నాంది పలికింది సీఎం చంద్రబాబు,
- తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అన్నదాతల సంక్షేమం,
- అభివృద్ధిని చూసి వారవలేక వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజాప్రతినిధులు, ప్రజలు తిప్పి కొట్టాలి - ఎమ్మెల్యే కోళ్ల,





శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతిరిది

శృంగవరపుకోట నియోజకవర్గం లక్కవరపుకోట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు, సంక్షేమం అంటే తెలుగుదేశం పార్టీ అని మరో మారు నేడు రుజువయిందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల లో భాగంగా నేడు రైతులకు అన్నదాత సుఖీభవ పీయం కిసాన్ పథకం వల్ల రాష్ట్రంలోని 46,85,838 మందికి రైతులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని నేడు రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్"లి మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5000/- రూపాయలు చొప్పున రూ.2,342.92 కోట్ల నిధులు మరియు కేంద్రం వాటా కింద ఒక్కో రైతుకు ఇచ్చే రూ.2 వేలు రూపాయలు చొప్పున రూ. 831.51 కోట్లు రైతులకు అందించనున్నామని తెలిపారు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు జమ... ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు.... తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అన్నదాతల సంక్షేమమమని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచే రైతన్నల అభ్యున్నతే మా ధ్యేయమని.... మా జెండాలో నాగలి రైతు గుర్తుగా మా ఏజెండాలో నదుల అనుసంధానం ఉచిత విత్తనాలు ఎరువులు గిట్టిబాటు ధరలు వంటి అన్నదాతల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి సుధా రాణి, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి, ఎంపీపీ సండి సోమేశ్వరరావు,మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు, సర్పంచ్ కెర్రు పార్వతి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి,జనసేన నాయకులు వర్మ రాజు, ఎర్ర లక్ష్మి,ప్రత్యేక అధికారి మురళి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల

- తల్లి పాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది అన్న ఎమ్మెల్యే,
- తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లి పాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దాం,



శృంగవరపుకోట ఎల్లో సంఘం ప్రతినిధి ఆగస్టు 2 :-

శృంగవరపుకోట నియోజకవర్గం ఎల్కోట మండల కేంద్రంలో ఐ సి డి ఎస్ కార్యాలయంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శృంగవరపుకోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తల్లి పాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దామని (ఆగష్టు 1 నుంచి ఆగష్టు 7) వరకు నిర్వహిస్తున్న వారోత్సవాలలో ప్రతి అంగన్వాడీ కార్యకర్త గర్భిణీ సమయం నుండే పుట్టే బిడ్డకు తల్లిపాలు ఇస్తే ఏం ప్రయోజనం కలుగుతుందో తెలియజేయాలని ముర్రుపాలు లేత పసుపు రంగులో ఉంటాయని, అప్పుడే పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు అందించడం వలన పిల్లలు పౌష్టికంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు....ఆదే విధంగా తల్లి పరిశుభ్రతను పాటించి పిల్లలకు పాలు ఇచ్చే సమయంలో కూర్చొని ఇవ్వవలసిందిగా వివరించారు...అలాగే తల్లి పాలలోనే కొలెస్ట్రాల్, మినరల్స్, విటమిన్లు అనేక పోషకాలు ఉంటాయని పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలనే పట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలింతలకు అన్న ప్రసన్న చేయడం జరిగింది అలాగే గర్భిణీలకు సీమంతం ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిపించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కెర్రు పార్వతి, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఎన్ టి ఆర్ భరోసా కొత్త పెంక్షన్స్ పండుగ అన్నదాత సుఖీభవ ప్రారంభం



సూళ్లూరుపేట ఎల్లో సింగం రిపోర్టర్

సూళ్లూరుపేట పట్టణం లోని సత్య సాయి కళ్యాణ మండపం లో శనివారం ఎన్టీఆర్ భరోసా కొత్త పెంక్షన్ల పంపిణి పండుగ వాతావరణం లో జరిగింది తడ , సూళ్లూరుపేట,దొరవారిసత్రం మండలాలకు చెందిన కొత్త లబ్ధిదారులకు మంజూరైన పెంక్షన్లను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా పంపిణి చేశారు, ఈ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరిగింది,పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు తరలి వచ్చారు.కొత్త పెన్షన్లు అందుకోవడం జరిగింది, అనంతరం ఇదే వేదిక పై జరిగిన సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా జ్యోతి వెలిగించి ,ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా ప్రారంభించారు , వ్యవసాయ శాఖా అద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే చేతులు మీదుగా నియోజకవర్గం లోని రైతులకు అన్నదాత సుఖీభవ నగదు చెక్కును రైతులకు అందజేశారు,అలాగే డ్రోన్లు , విత్తనాలు కూడా పంపిణి చేయడం జరిగింది,ఈ కార్యక్రమాలలో సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి ,పట్టణ టీడీపీ అధ్యక్షులు ఆకుతోట రమేష్,కార్యదర్శి ఏ జి కిషోర్ , టీడీపీ నేతలు పచ్చవ మాధవ నాయుడు, బి జే పి కన్వీనర్ తాడిపత్తి ఆదినారాయణ రెడ్డి, పట్టణ బి జే పి అధ్యక్షులు అత్తిరాల కిరణ్ కుమార్ ,జిల్లా కార్యదర్శిలు బెజవాడ విజయమ్మ,రాచర్ల కృష్ణమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.



మన తిరుపతి ప్రెస్ క్లబ్. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం పొందిన వారు కార్యవర్గ సభ్యులు సోమవారం ఉదయం 9 గంటలకు మన తిరుపతి ప్రెస్ క్లబ్ లో సమావేశం ఉంటుంది సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరు రావాలి ముఖ్య గమనిక తిరుపతి ఎస్పీ గారిని కలవడం జరుగుతుంది మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఉన్న సభ్యత్వం ఉన్న జర్నలిస్టులందరూ మీరు పని చేస్తున్న సంస్థ ఐడి కార్డ్ ఆధార్ కార్డు తీసుకురావలసిందిగా కోరుకుంటున్నాము. రాని వారిని కచ్చితంగా ప్రెస్క్లబ్ లో నుంచి తొలగించబడుతుంది ఇట్లు మన తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యవర్గం

## బాపట్ల కలెక్టరేట్లో బళ్లారి రాఘవ 145 వ జయంతి వేడుకలు

### స్వాతంత్ర సమరయోధుడు బళ్లారి రాఘవ 145 వ జయంతి వేడుకలలో పాల్గొన్న ఇన్చార్జి డిప్యూటీ కలెక్టర్ గంగాధర్ గౌడ్ ,బాపట్ల ఆర్డిఓ గ్లోరియా,ఎమ్మార్వో షలీమా.

బాపట్ల టౌన్, ఎల్లో సింగం

బాపట్ల కలెక్టరేట్లో స్వాతంత్ర్య సమరయోధులు బళ్లారి రాఘవ 145వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం గొప్ప భాగ్యమని దేశానికి వారు చేసిన సేవలు వెలకట్టలేనివని తెలిపారు.

**ఎవరు ఈ బళ్లారి రాఘవ?**


అనంతపురం జిల్లా తాడిపత్రిలో 1880 ఆగస్టు 2వ తేదీన జన్మించిన బసప్ప అనే వ్యక్తి తర్వాత బళ్లారిలో స్థిరపడి బళ్లారి రాఘవగా తన పేరును రూపాంతరం చేసుకుని బళ్లారి ఖ్యాతిని ఇనుమడింపజేశారు.

అలాంటి గొప్ప వ్యక్తి 145వ జయంతి వేడుకలు శనివారం బాపట్ల కలెక్టరేట్లో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిప్యూటీ కలెక్టర్ గంగాధర్ గౌడ్ ఆర్డీవో గ్లోరియా ఎమ్మార్వో షలీమా కలెక్టరేట్ ఉద్యోగులు తదిరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- కూటమి ప్రభుత్వ హామీలలో మరో ముందడుగు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసిన రాష్ట్ర ప్రభుత్వం.
- కూటమి ప్రభుత్వం చేతుల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపించింది ఎమ్మెల్యే
- వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసింది... రైతులను నట్టేట ముంచింది.
- రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతుల కష్టాలను గుర్తెరిగి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు
- నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 26062 మంది రైతులకు 17.8578 కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చింది.
- పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అమలు .




చంద్రగిరి ఆగస్టు 2/ఎల్లో సింగం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. అందులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు రెండవ తేదీన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు ఇద్దరూ కలిసి అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శిలో ప్రారంభించారు చంద్రగిరి మండల కేంద్రమైన తాహసిల్దార్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. రైతులకు చెప్పిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్నదాతలను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ పథకంలో ఒక్కో రైతుకు సంవత్సరానికి మూడు విడతలగా 20 వేల రూపాయల నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సాదారణ రైతు కుటుంబం నుంచి బయటకు వచ్చి రాజకీయం లో తనదైన శైలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలు తెలుసు. ముక్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను ఆదుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే పులివర్తి నాని విజ్ఞప్తి కి వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలను ఎమ్మెల్యే తెలియజేశారు. తక్షణమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ వ్యవసాయ శాఖ మంత్రిని దామలచెరువుకు పంపి ఒక ప్రనాలికను సిద్ధం చేసి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసి రైతుల నుండి మామిడి కొనుగోలు చేసి ప్రతి రైతుకు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసి రైతుల నుండి మామిడి కొనుగోలు చేసి ప్రతి రైతుకు గుజ్జు పరిశ్రమ, మండీ వ్యాపారులనుండి రైతులకు కిలో 8 రూపాయలు లెక్కనకొనుగోలు చేసిన తర్వాత రైతుల ఖాతాలో కిలోకి 4రూపాయల చప్పున నగదును రాష్ట్ర ప్రభుత్వం జమచేయడం జరిగిందిని తెలియజేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఉదాహరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి ఇప్పటికే రైతులు కోసం సబ్సిడీ ద్వారా పని ముట్లు, యూరియా, ట్రాక్టర్లు, వేరుశనగ విత్తనాలు,ఇతర పంటలు పండించే రైతుల రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందనీ తెలియజేశారు. ముక్యంగా అన్నదాత సుఖీభవ పథకంలో చంద్రగిరి నియోజకవర్గంలో 26062 మంది రైతులకు సుమారు 17.8578 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని ఎమ్మెల్యే గారు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల వారిగా లబ్ధి పొందిన రైతుల వివరాలు చంద్రగిరి మండలంలో 4,504 మంది రైతులకు 2.94 కోట్లు రూపాయలు మంజూరు.చిన్నగొట్టిగల్లు మండలంలో 4,359 మంది రైతులకు 3.07 కోట్లు రూపాయలు మంజూరు.తిరుపతి రూరల్ మండలంలో 2,919 మంది రైతులకు 1.94 కోట్లు రూపాయలు మంజూరు.పాకాల మండలంలో 5,029 మంది రైతులకు 3.52 కోట్లు మంజూరు.యర్రావారిపాలెం మండలంలో 4,944 మంది రైతులకు 3.43 కోట్లు రూపాయలు మంజూరు.రామచంద్రాపురం మండలంలో 4,307 మంది రైతులకు 2.95 కోట్లు రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందనీ తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని వారి కష్టాలకి వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రైతు గెలవాలి .. వ్యవసాయం నిలవాలనేది చంద్రబాబు సంకల్పం ఎమ్మెల్యే బేబినాయన






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

రైతు గెలవాలి.. వ్యవసాయం నిలవాలనేది తెలుగుదేశం ప్రభుత్వం నినాదం ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఎమ్మెల్యే బేబినాయన స్పష్టం చేశారు. బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అన్నదాత సుఖీభవ రైతు సదస్సులో ఆయన పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద బొబ్బిలి నియోజకవర్గంలో 35,054 మంది రైతులకు రూ.24.14 కోట్లను విడుదల కావడంతో రైతులు సంబరాలు చేసుకున్నారు.రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నవధాన్యాలు వేసి ఎమ్మెల్యే బేబినాయన కృతజ్ఞతలు తెలియజశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ఏడాదికి 20,000 అన్నదాత సుఖీభవ సాయం. ఇప్పుడు 7000. అక్టోబర్ లో 7000. జనవ రిలో 6000 చొప్పున కేంద్ర ప్రభుత్వంతో కలిపి అందిస్తున్నామని కౌలు రైతులకు కూడా రెండు విడతల్లో 20000 మొత్తం జమ చేస్తారని వెల్లడించారు. దయత కుటుంబంలో పుట్టిన చంద్రబాబుకు దళిత కష్టాలు తెలుసునని, అందుకే పెద్ద మొత్తంలో సాయం అందిస్తున్నారని తెలిపారు. అలాగే ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతులు ఖాతాలలో డబ్బులు వేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో మాట ఇచ్చిన విధంగా ముఖ్యమైన హామీని అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అలాగే, ప్రతిపక్ష పార్టీ వారు ఎరువుల కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో మాట ఇచ్చిన విధంగా ముఖ్యమైన హామీని అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అలాగే, ప్రతిపక్ష పార్టీ వారు ఎరువుల విషయంలో కృత్రిమ కొరతను సృష్టించి రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని, అటువంటి వాటిని రైతులు నమ్మవద్దని అన్నారు.గత ప్రభుత్వం హయాములో ఈ సమయానికి కేవలం 2800 టన్నుల ఎరువులు సరఫరా చేస్తే, కూటమి ప్రభుత్వం ఇప్పటికి 4500 టన్నుల ఎరువులను సరఫరా చేసిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఇప్పటికి 4500 టన్నుల కేంద్ర ప్రభుత్వంతో చర్చించి, రైతులందరికీ కావలసిన ఎరువులు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల రైతులు, మాజీ ఎమ్మెల్యే,బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహ ణ కార్యదర్శులు అల్లాడ భాస్కరరావు. చింతల రామకృష్ణ ,రాష్ట్ర గ్రంథాల య డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు , బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ , బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు.తెర్లాం ఎంపీపీ నర్సుపల్లి వెంకటే ష్ , గున్న తోటవలస సర్పంచ్ సింగనపల్లి ఈశ్వరరావు, రామభద్రపు రం మండలం టీడీపీ అధ్యక్షులు కరణం భాస్కర రావు,ప్రభుత్వ అధికారులు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## చైర్మన్ కుటుంబానికి అండగా ఉంటా... ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.....



పీఏసీఎస్ చైర్మన్ రెడ్డి పారాన్నాయుడు కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.బొబ్బిలి నియోజకవర్గంలో గల రామభద్రపురం మండలం కొత్తరేగ పీఏసీఎస్ చైర్మన్ రెడ్డి పారన్నాయుడు అనారోగ్యంతో మృతిచెందడంతో శనివారం ఉదయం పారన్నాయుడు పార్థివ దేహానికి ఎమ్మెల్యే బేబినాయన నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో టీడీపీ జిల్లా ఉపా ధ్యక్షులు మడక తిరుపతి, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## గర్భస్థ లింగ నిర్ధారణ తెలుసుకోవడం చట్టరీత్య నేరం

వాయల్పాడు 2/8/25



మండలం కేంద్రం లోని నమాజు కట్ట ఉర్దూ స్కూల్. లో తల్లులకు, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి. టి ) పై డి. ఎమ్. హెచ్. ఓ. ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుచు మన జిల్లా లో లింగ నిష్పత్తి 926ఉందని అనగా 1000మంది బాలురకు 926మంది అమ్మాయిలు ఉన్నారని తెలిపారు. ఆడ పిల్ల ఐన మగ బిడ్డ ఐనా సమానంగా చూడాలని వ్యత్యాసం చూపరాదనీ అన్నారు. గర్భిణీ సమయం లో స్కానింగ్ కేవలం పిండ ఆరోగ్య పరిస్థితి కోసం మాత్రమే చేస్తారణి తల్లులు గమనించగలరు అన్నారు. గర్భం లో పెరిగే పిండం యొక్క లింగం ఆడ లేదా మగ అని తెలుసుకోవడం చట్ట రీత్యా నేరం అన్నారు. అలా లింగం చెపినట్లయితే చట్ట రీత్యా ఇందులో పాల్గొన్న అందరు చట్ట రీత్యా శిక్షర్హులు అన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ అమృత, ఏ. ఎన్. ఎమ్ సరోజమ్మ ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యతమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## 20 సంవత్సరాలు మూతపడిన పోల్ సెంటర్ ను 3.5 కోట్ల రూపాయలతో తిరిగి ప్రారంభించిన మంత్రి సవిత





పెనుకొండ :
.రైతులకు నాణ్యతమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలోవిద్యుత్‌వ్యవస్థ విధ్వ%శీ%శం అయ్యిందన్నారు. పెనుకొండ మండల కేంద్రంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ కార్యాలయ%శీ% నూతన భవనం ను ప్రారభించారు. అనంతరం పట్టణ కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా మూత పడిన కరెంట్ పోలు తయారీ కేంద్రం మంత్రి సవితగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థ విధ్వంసం చేశారని తెలిపారు. గత ప్రభుత్వం లో విద్యుత్ వ్యవస్థపై కక్ష పెట్టుకున్న జగన్ దానిని విధ్వంసం చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని తెలిపారు. 1986లో మా తండ్రిగారైన ఎస్ రామచంద్ర రెడ్డి గారు ఇక్కడ ప్రజలకు అవసరాలకై పోల్ సెంటర్ ను ప్రారంభించారని కొన్ని అని వార్య కారణాలవల్ల మూతపడిందని 3.5 కోట్లతో పోల్ సెంటర్ ప్రారంభిచా మన్నారు .రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్ తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్ ను ఎటువంటి అంతరాయాలూ లేకుండా కూటమి ప్రభుత్వం అందిస్తున్నా మన్నారు.. .సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌరఫలకాలను ఉచితంగానే అమర్చుతున్నామన్నారు. త్వరలో నియోజకవర్గంలో 3 సబ్ స్టేషన్ లకు భూమిపూజ చేయబోతున్నామని పూర్తీ చేసిన 2సబ్‌స్టేషన్‌లు కూడా ప్రారంభిస్తున్నా మన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మోటర్లకు మీటర్లు రద్దు చేశామన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారం మేము చార్జీలు పెంచడం లేదని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 300 మంది రైతులకు అగ్రికల్చర్ కనెక్షన్ కూడా ఇచ్చామన్నారు గత ప్రభుత్వం కనీసం కేబుల్ కండక్టర్ కూడా ఇవ్వలేకపోయిందని తెలిపారు .వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించి రైతులను ఆందోళన చేసిందన్నారు.. ఈ కార్యక్రమంలో %ూజు% సంపత్ గారు జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప గారు %ణజు% ,విద్యుత్ శాఖ అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్ పథకంతో రైతులకు ఆర్థిక భద్రత

**-జిల్లాలో 1,18,629 మంది రైతులకు**

**రూ. 80 కోట్ల 77లక్షల లబ్ధి..**


**-జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**



విజయవాడ,
రైతుల ఆర్థిక స్థిరత్వానికి వ్యవసాయరంగ బలోపేతం చేయడానికి అన్నదాత సుఖీభవ %-% పి.యం. కిసాన్ పథకం ద్వారా అందించే ఆర్థిక సాయం ఎంతగానో దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అన్నారు. జి. కొండూరు మండలం కవులూరు గ్రామంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ %-% పి.ఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పాల్గొని లబ్ధిదారులైన రైతులకు ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రైతు పాత్ర కీలకమని, రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సబ్బిడీ పై విత్తనాలు ఎరువులు పంపిణీ, పంట వేసేనాటికి అవసరమైన పెట్టుబడి సాయం, పండిరచిన ఉత్పత్తులకు కనీస మద్దతుధర కల్పించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. పీఎం కిసాన్ పథకం కింద మూడు విడతలగా 6000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి 14 వేల రూపాయలు కలిపి మొత్తంగా 20వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడతగా జిల్లాలో 1,18,629 మంది రైతు కుటుంబాలకు రూ. 80 కోట్ల 77లక్షల లబ్ధి చేకూర్చామన్నారు. రైతులకు ఆధునిక పరికరాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా డ్రోన్ల ద్వారా సాగుకు సహకారం అందిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. అర్హతఉన్న పతి రైతుకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, సాంకేతిక కారణాలతో ఎవరికైన అందకపోతే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ లబ్ధిదారులైన రైతులకు 20 కోట్ల 19 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అందజేశారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అమలు - గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**




గత ప్రభుత్వం ధరల స్థిరీకరణ కోసం 3 వేల కోట్లు కేటాయిస్తామని రైతులను జగన్ రెడ్డి మోసం చేస్తే.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు అన్నారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు.
నియోజకవర్గంలోని 37 వేల మందికి పైగా రైతులకు నేడు మొదటి విడత పెట్టుబడి సాయం కింద దాదాపు 26 కోట్ల రూపాయలతో ప్రతి రైతుకు మొదటి విడతగా రూ.7 వేల రూపాయలు వారి ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం మూడు విడతల్లో రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సహాయం కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ నేడు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించడం జరిగిందని, ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు తిరిగేందుకు ఉచిత బస్సు ప్రయాణం సీఎం చంద్రబాబు కల్పించబోతున్నారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ప్రారంభించబోతున్నారన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం పై వైసిపి అనవసరంగా బురద చల్లుతుందని ఎమ్మెల్యే అన్నారు.

# గిరిజన న్యాయ జాగృతి కీలక మైలురాయి



తిరువూరు,
రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (ఎస్ఎల్ఎస్ఏ) చరిత్రలో గిరిజన న్యాయ జాగృతి కీలక మైలురాయి అని.. నల్సా సంవాద్ పథకంతో ఆదివాసీల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ రవినాథ్ తిల్హారీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, కృష్ణా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఎన్‌టీఆర్ జిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఎ.కొండూరు ఎస్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో గిరిజన న్యాయ జాగృతి పేరుతో కొత్త మాడ్యూల్ న్యాయ సేవల శిబిరం జరిగింది. గిరిజనుల ఆరోగ్యం, హక్కుల రక్షణ, సమస్యలకు పరిష్కారం లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ రవినాథ్ తిల్హారీ మాట్లాడుతూ నల్సా సంవాద్ (%ూూవీూూణ -% స్ట్రెంథనింగ్ యాక్సెస్ టు జస్టిస్ ఫర్ మార్జినలైజ్డ్ వల్నరబుల్ ఆదివాసీస్ అండ్ డీనోటిఫైడ్/నోమాడిక్ ట్రైబ్స్) పథకం-2025 ప్రయోజనాలు, లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు, గిరిజనుల సాధికారతకు దోహదం చేస్తాయన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in